# ఇది కథకాదు

రచన : శ్రీ కె. పి. బాబు.

నాకింకా పెళ్ళి కాలేదు. స్నేహితుల్లో నాకన్న చిన్న చిన్న వాళ్ళకే అయిపోయింది. ఉదాహరణకి ప్రభాకరాన్ని తీసుకుంటే – వాడి కప్పుడే ఇద్దరు పిల్లలు కూడాను! పెద్ద పిల్ల సుందరికి మాటలూ వచ్చేశాయి. నే నగుపించడ మాలస్యం – వాళ్ళమ్మని కూడ వదిలేసి, పరుగెత్తుకుంటూవచ్చి – నాకాళ్ళు వాటేసుకుంటుంది. 'దా – పెద నాన్నా – దా! బజారుకెళ్లీ – మిఠాయీలూ, పూలూ అయీ కొనుక్కొత్తుకుందాం – దా!' అంటుంది.

పెద్దనాన్న!... ఇంకా అవివాహితునిగానే వున్న నాకు ఆ పిల్ల సంబోధన కాస్తసిగ్గు కల్గించినా, ఏమిటో – వాళ్ళ మధ్యవున్న ఆ కాస్సేపూ ఏవో స్వర్గీయానందాలకు లోనౌతాను. కాని – అటువంటి ముద్దు – ముచ్చట్లు స్వకీయంగా నేనెందుకు పొందలేక పోతున్నాను – యీనాటికి కూడా? అదే యిప్పుడు చెప్పదలిచాను.

× × ×

'అర్ధాంగి' అన్నమాటకే సరైన అర్థం తెలియని రోజుల్లో నాకు శకుంతల పరిచయమైంది. నాకు కథలు రాయడమెంత పిచ్చో కారమ్స్ ఆడ్డం–వీణ వినడం అంత ఇష్టం. వాళ్ళింట్లో ఆ రెండూ వున్నాయి. శకుంతల నాతో కారమ్స్ ఆడేది; వీణ వినిపించేదినాకు. రోజూ వాళ్లింటికి వెళ్ళేవాడిని తప్పకుండా. వెళ్ళీవెళ్ళడంతోనే ఇంత కాఫీ ఫలహారం తెచ్చిపెట్టేది. ఆరోజుల్లో వాటికి మించిన అమృతం ఇంకోటి నాకు కనిపించేదికాదు! వాటిని సేవిస్తూ నేను "వీణవాయించవూ?" అంటే – తను 'కారమ్స్ ఆడవూ?' అనేది. అలా కాస్సేపు ఇద్దరం చిలిపిగా తగవులాడుకుంటూ కూర్చునేవాళ్లం. మధ్యలో వాళ్లమ్మగారొచ్చి, తుని తగవుగా "కాస్సేవు ఏమన్నా కబుర్లు చెప్పబాబూ. ఏంతోచటం లేదు" అనేది. వాళ్లమ్మగారలా అన్నాక మాత్రం శకుంతల పానకంలో పుడకని చేజేతులారా తెచ్చిపెట్టుకున్నామే అన్నట్లు బాధగా చూసేది నావంక.

అలా రోజులు గడిచేకొద్దీ శకుంతలమీద విపరీతమైన అనురాగం నాలో పెరుగుతూ వచ్చింది. రోజురోజుకీ ఆమెలో ఏదో అనిర్వచనీయమైన ఆకర్షణ పెంపొందుతూ, నన్నామెదగ్గరకి–బాగా చేరువకి లాక్కొంటున్నట్లు తోచేది. అంతలో ఒకనాడు నా స్నేహితుడు దివాకర్ని నాతోబాటు శకుంతల యింటికి తీసుకెళ్లడం జరిగింది. వాడొక చిత్రకారుడనీ, నా ముఖ్య మిత్రుడనీ వాళ్లకి అప్పటికే తెలుసు.

మేమిద్దరం వెళ్ళేసరికి శకుంతల వీణ వాయిస్తూవుంది. నాతో మరోమనిషి ఎవరో రావడంచూసి ఆమె లేచి పోయింది. నేను వారించి, దివాకరని ఆమెకూ – ఆమెను వాడికీ పరిచయం చేశాను. ఇక వెళ్ళిపోతే బాగోదన్నట్లు శకుంతల అలాగే వీణవద్ద కూర్చుండిపోయింది మాట్లాడుతూ. నేనూ, దివాకర్ ఆమెకు కొంచెం దూరంలో చెరో కుర్చీలో కూర్చున్నాం. దివాకర్ మాట్లాడుతూనే తన చేతిలోవున్న నోట్ బుక్కులో పెన్నుతో ఏదో వ్రాయసాగాడు. పదేపదే ఆమెను పరీక్షగా చూస్తూ, మాట్లాడుతూ, ఆ పుస్తకంలో వాడేం రాస్తున్నాడో నాకూ ముందు బాధపడలేదు. కాని, శకుంతల అమ్మగారు వచ్చాక మాటల మధ్యలో వాడా పుస్తకాన్ని అందరికీ చూపించినప్పుడు వాళ్లతోబాటు నేనూ చకితుణ్ణయాను. కొత్తగా బోడభ్యసిస్తున్న విద్యనక్కడ ప్రదర్శించాడన్నమాట. ఆ పుస్తకంలో ఒక పేజీ నిండుగా శకుంతలని–వీణముందు కూర్చున్న శకుంతలని చిత్రించేశాడంతలోనే పెన్నుతో!

ఆ తర్వాత అప్పుడప్పుడూ వాడు ఒంటరిగా కూడా వాళ్ళింటికి వెళ్ళిరావడం మొదలైంది. అప్పట్నుంచీ శకుంతల నాతో తన సాన్నిహిత్యాన్ని వీలైనంతగా

తగ్గించుకొంటున్నట్లు కనిపించింది. ఉన్నట్లుండి ఒక నాడు దివాకర్ నాకగుపించి, "ఒరే! మనసులో వుంచుకో. నీ ఫ్రెండ్ శకుంతల నాకివ్వాళ ఒక ముద్దిచ్చింది. నేను కోరడమాలస్యంగా తన సర్వస్వాన్నీ ధారపోసేట్లుంది' అన్నాడు. వాడబద్ధాలు చెప్పడు. అది నిజంకూడా. నేను శకుంతలని ఆరాధిస్తున్నానని తెలిసి, ఆమె చపలచిత్తురాలని నన్ను హెచ్చరించడానికే తెలియజేశాడు.

'ప్రేమ' విషయంలో అప్పటికే నాకు చాలా గొప్ప గొప్ప అభిప్రాయాలుండేవి. ముఖ్యంగా-పెళ్ళికి ముందు మానసికంగా మాత్రం వృద్ధి ఆయినదే పవిత్రమైన ప్రేమ అనీ, మన సాంఘికవ్యవస్థలో ప్రణయానికి పూర్ణత్వం కలిగించేది పెళ్ళేననీ నమ్మేవాడిని. అందుకే దివాకర్ అలా చెప్పేసరికి నా మనసు చలించింది. శకుంతల నాలో గొప్ప కదలిక కలిగించింది. 'మన సంఘంలో - నిజం చెప్పాలంటే, శకుంతలవంటి వాళ్ళే అధికంగా కనిపిస్తున్నారీనాడు. అటువంటి దుర్బలులవల్లనే యీనాడిన్ని భ్రూణహత్యలూ, గర్భస్రావాలూవంటి అకృత్యాలెన్నో చాటు మాటున జరుగుతున్నాయి' అని పించింది. నా అభిప్రాయాలు నిజమని చెప్పి, నేను ప్రేమకథలనే కాక ఇటువంటి జీవిత సత్యాలను కూడా కథలుగా వ్రాయడానికి తగిన ఉత్సాహ ప్రోత్సాహాలు కలిగించిన వ్యక్తి సీత.

అదే సమయంలో ఒక పత్రిక 'నేటి యువతీయువకుల వైవాహిక వాంఛలు' అన్న విషయంపై చర్చనడిపింది. ఆ చర్చలో చాలా మంది యువతీయువకులు పాల్గొని, తమకు ఎటువంటి వధూవరులు కావాలో తెలియజేశారు. కాని, ఎవరిలో చూచినా ఏదో పేరాశ గోచరించింది నాకు.

'నాకు ఇంద్రుడు, చంద్రుడు రాముడువంటి భర్త కావాల'ని యువతులూ, 'మాకు రంభా ఊర్వశి సీత వంటి భార్య కావాల'ని యువకులూ తెలియజేశారు. నాలో ఆవేశంకలిగి, ముగింపుకు ముందు నేనూ ఆ చర్చలో పాల్గొన్నాను.

'దేశంలో ఎటువంటి యువతీయువకులకైనా ఏదో ఒక రకంగా వైవాహిక వాంఛలు నెరవేరే అవకాశం వుంది. కాని, అజ్ఞానంతోనో, అమాయకత్వంవల్లనో, స్వార్థపరుల మూలానో కాలుజారి పశ్చాత్తాపపడే అబలలనేకులు నేడగుపిస్తున్నారు. అటువంటి వారికి 'పతిత' అనే ముద్రతో యావజ్జీవితం అలమటించి పోవలసిందేనా? పొరబాటనేది మానవ సహజం. ఏ పొరబాటునైనా క్షమించే యీ భారతజాతి ఆ పొరబాటునెందుకు క్షమించలేదు? నేను మాత్రం అలా దెబ్బతిని కళ్ళుతెరిచి వగచే అభాగిని నెవతెనో ఒకతెను వివాహమాడ దలిచాను' అని నా వైవాహిక వాంఛను ప్రకటించాను.

నా అభిప్రాయం యువకలోకంలో అలజడి రేకెత్తించింది. ఆ చర్చలో పాల్గొన్నవారిలో సంపాదకులకు ఉత్తమంగా తోచే అభిప్రాయాలు వెల్లడించిన యువతీయువకులకు ఆ పత్రికాధిపతులు బహుమతులు కూడా యిచ్చారు. నాకు ఫస్టు ప్రైజ్ లభించింది! కాని, మిత్రబృందం నన్నుడికించ నారంభించింది. 'ఏరా! దేశంలో


## గమనిక

మా కంపెనీ "గీతామార్కు" చేనేత వస్త్రములు చాలా నాణ్యమైనవి. పేదలు, మధ్యరకము, ధనికులు మొదలయిన ప్రజలందరికి అందుబాటులో ఉండు రకములను తయారుచేసి విడుదల చేయుచున్నాము. మీరు బట్టలను ఖరీదు చేయునప్పుడు వాటిమీద "గీతామార్కు"ను గమనించ ప్రార్థన.

గీతా అండు కంపెని, జవుళి వ్యాపారం, ఈరోడు. (S.I.)

నీవంటి పతితోద్ధారకులు అధికమైతే ఉన్న పతితలు చాలక మరికొందరు యువతీమణుల్ని ప్రత్యేకం మీ కోసం పతితల్ని చేయాల్సివస్తుందేమో!' అని వాళ్ళు హేళన చేస్తుంటే-నాకేమో లోలోన బాధగానే వుండేది. ఆ బాధంతా ఒకసారి సీతవద్ద వెళ్లబుచ్చుకుంటే, ముందు నవ్విందామె. తరువాత సీరియస్‌గా, 'నాకు తెలిసినంతవరకూ నీవు లేవదీసిన సమస్య ప్రస్తుతానికి అనుగుణ్యమైంది; అవసరమైందీను. అంతేకాదు బాబూ! ఇటువంటి సంస్కారం ఆచరణలో చూపడం కూడా నీబోటి ఏ కొద్ది మందికి మాత్రమే చేతౌతుంది-అంటే చాలా?' అంది. నాకెంతో బలం చేకూరినట్లయింది. అంతేకాదు-ఆ నాటితో సీతతో నాకు గల పరిచయం అధికమైంది కూడా. అంతవరకూ ఆమెకు నా అచ్చయిన రచనలు మాత్రమే యిచ్చేవాడిని చదవడానికి: ఇక అచ్చుకి పంపేవికూడా ఆమెకు చూపించడానికి అలవాటయ్యాను.


తనకి వ్రాయడం తెలియదని చెప్పేదిగాని, సీతలో ఎటువంటి భావాలుండేవని! ప్రతిసారీ ఆమె చదివి యిచ్చిన నా వ్రాతప్రతిని పత్రికలకు పంపేముందు, 'ఎలావుంది ? బాగాలేదా ? ఎక్కడన్నా మార్చాలా?' అని అడిగేవాడిని. ఆమె నవ్వేది. 'ఇదిగో, బాగోకపోతే అసలు దీనిని పంపవద్దనే చెప్పేదాన్ని. మార్చాల్సినదంటూ వుంటే నేనే మార్చేసేదాన్ని—ఏం ? నీవు ఒప్పుకోవా?' అనేది. 'ఒప్పుకోకపోవడానికి నాకేం అధికారముంది? ఇందులో వ్రాత, భాష, నావిగాని మిగతావన్ని నీకే గదా!' అని నేనూ నవ్వేవాడిని.

సినిమా, పత్రిక, పుస్తకం, ఎవరో ఒకరి వ్యక్తిత్వం - ఇలా ఎప్పుడూ ఏదో ఒకదాని గురించి చర్చించుకుంటుండే వాళ్లం మేమిద్దరం. తరుచుగా మాయిద్దరి అభిప్రాయాలూ ఏకమవుతుండేవి. ఎప్పుడన్నా భేదించినా—యిద్దరం ఎవరో ఒకరి అభిప్రాయాన్ని సవరణలతోనన్నా అంగీకరించి రాజీపడుతుండే వాళ్లం. ఆ విధంగా మా మైత్రి అవిచ్ఛిన్నంగా కొనసాగింది. మధ్యలో ఎందరెందరో మాకు తగిలారు. కాని, ఏ ఒక్కరివల్లా మా ఉద్దేశాలు మారలేదు; మా స్నేహం కుంటుపడలేదు.

మరి కొంతకాలం గడిచాక నాకు తెలిసింది కృష్ణావతారం ప్రేమిస్తున్నది సీతనే నని! వాస్తవానికి అన్ని విధాలా అతను సీతకి తగిన వరుడే. కనుక త్వరలోనే అతనామె అంగీకారాన్ని సైతం పొందవచ్చు ననిపించింది. అదేమోగాని, అలా అనిపించినప్పటినుండి నాలో ఏదో వర్ణనాతీతమైన వ్యధానలం దినదినాభివృద్ధి చెందుతూ, నన్ను లోలోనే దహించసాగింది. 'ఇదేమిటి? సీత మా ప్రాణమిత్రురాలు. ఆమెకి తగినవాడు అవతారం. ఆమెకి అటువంటివాడు భర్తగా లభిస్తున్నందుకు నిజంగా నావంటి వాడెంతో ఆనందించాల్సింది పోయి, ఇలా బాధపడటమేమిటి?' అన్న తర్కం


ప్రకాశమునకూ... మన్నికకూ

''బెంగాల్ లాంప్'' నే ఉపయోగించండి.




ఆంధ్రప్రదేశానికి సోల్ ఏజెంట్లు:

జి. ఎ. పరశురాం అండుకో.,

తిలక్ రోడ్ :: హైదరాబాదు. (ఎ. పి.)

నాలో నాకే కలిగింది. అందువల్ల చివరికి నాకు తేలిందేమంటే నేనూ సీతని ప్రేమిస్తున్నాను! ఆ అవతారంకంటే అధికంగా నేనామెను ప్రేమిస్తూ వస్తున్నాను!! విస్మయ చకితుణ్ణయ్యాను. ఎందుకంటే – అంతవరకూ ఆసంగతి నాకే తెలియదు, అంటే – నామనసే నన్ను మోసగించిందన్నమాట! 'పోనీ, నేను మాత్రం ఎందుకు నాప్రణయాన్ని సీతకి వెల్లడి చేసుకోరాదు!' అని ఆలోచించాను. కాని, ఏ ముఖం పెట్టుకుని నే నాపని చేయగలను?

వయసులో, చదువు సంధ్యల్లో, మిగిలిన గుణగణాలన్నింటిలో కూడా సీత నాకన్నా అధికురాలు! నేనో? తెచ్చేది నాన్నా, అన్నయ్యా అయితే– తినేది ఏడుగురమున్నాం. నాకు పెళ్లి కావలసిన చెల్లెలుంది, చదువుకుంటున్న తమ్ములిద్దరున్నారు. నేను చూస్తే నిరుద్యోగిగా, పత్రికలే ప్రపంచంగా తిరుగుతున్నవాడిని.

కాని, సీత విషయంలో నాలో బాధ ప్రారంభమైనప్పటినుంచీ ఇక మా ఊళ్ళో వుండ బుద్ధికాలేదు. వ్యాపారార్థం మద్రాస్ పోతున్న ఒక మిత్రుడితో కలసి ఒక శుభముహూర్తాన మకాం ఎత్తేశాను: మద్రాసులో నాకు తెలిసిన పత్రికలవారందరినీ కలుసుకొన్నాను. తీవ్రంగా ప్రయత్నించాను. అనుకున్నంత అవకాశం దొరకలేదుగాని, ఇక మద్రాసు నొదిలి పోవడం మాత్రం జరగలేదు. నా జీవితాశయమైన రచయితగానే జీవించ సాగాను. నా సాహసాన్ని అభినందించి ఆనందించిన వారిలో సీత ముఖ్యురాలైంది! కాని, ఆ సాహసానికి మూలమేమిటో అప్పటి కామెకి పిసరంతైనా తెలియదు!!

కొన్నాళ్ళకి నాకో దుర్వార్త తెలిసింది. సీత జబ్బుపడింది! డాక్టర్లు చూచి. అది టి. బి. ఆరంభ దశలాగుంది; తగిన శ్రద్ధ తీసుకుంటే మరేం ప్రమాదంలేదన్నారట! కాని, నాకేమో గాభరాపుట్టింది. నాకే ఆ రోగమొచ్చినా అంత భయపడేవాడిని కానేమో! వెంటనే శెలవుతీసుకుని మాఊరు వెళ్ళాను. సీత కులాసాగానే కనిపించింది. తగిన మందులూ అవీ వాడుతూ, విశ్రాంతిగా కొంతకాలం గడిపితే ఏమీ వుండదన్నారట డాక్టర్లు. నేను వెళ్ళేసరికి సీత మంచంమీద పడుకుని ఏదో ఆలోచిస్తూవుంది. నన్ను చూడగానే లేచికూర్చుంటూ, చిరునవ్వుతో కుర్చీ చూపించింది. కాని, ఆ నవ్వులో వెనుకటి మాధుర్యం లేకపోగా – ఏదో విషాదం ప్రతిఫలించింది. కొంతసేపు ఆ మాటా యీ మాటా చెప్పు




దేశమంతటనూ ప్రఖ్యాతి గాంచినవి.

రాయల్ బనియన్లు

* శ్రేష్ఠమైన రకం
* తక్కువ ధర
* చిరకాల మన్నిక
* చక్కని అల్లిక

ఇంటర్‌లాక్ బనియన్లు మా విశిష్ఠత.

: తయారించువారు :

రాయల్ నిట్టింగ్ కంపెని

తిరుపూరు. (S.I.)

ఏజెంట్లు: శ్రీ వేంకటేశ్వరా టెక్స్‌టైల్స్

కంపెని, కావలి.

కుంటూ గడిపాం. కాని, ఎంత మాట్లాడినా నే నాశించిన విశేషం తెలియరాలేదు. అందుకని తెగించి చివరికి నేనే కదిపాను!

'అవతారం కనిపించలే దింతవరకూ. ఏమైనట్లు?' అని అడిగానో, లేదో సీత ముఖం వెలవెలబోయింది. మరికొన్ని క్షణాలకి చేతుల్లో ముఖం దాచుకుని ఆమె వెక్కి వెక్కి ఏడవసాగింది. నేను తెల్లబోయాను. 'ఏమిటిది సీతా? ఏం జరిగింది? నాకన్నా చెప్పవా? అయితే సరే - నేని వెళ్తున్నానుగాని, నీకేమన్నా బాధకలిగించివుంటే క్షమించు' అని నేను లేచిపోబోయే వరకూ ఆమె ఏమీ చెప్పలేకపోయింది.

ఇంతకీ జరిగిందేమంటే - అనుకున్న విధంగా కృష్ణావతారం సీతకి తన ప్రేమసంగతి చెప్పుకుని నానా అవస్థలూపడి చివరికెలాగో ఆమె అంగీకారాన్ని పొందగల్గాడు. ఇంకేం? ఒక శుభముహూర్తాన మనం పెళ్ళి చేసేసుకుందాం అని తనే చెప్పాడట. ఆ తర్వాతనే సీతకి జబ్బుచేసింది. ఆమె జబ్బు పడ్డప్పటినుంచీ, డాక్టర్లు ఆమె వ్యాధి ఫలానా అని చెప్పేవరకూ కూడా అవతారం తన ప్రాణమే పోతున్నంత హైరానా పడ్డాడట, పాపం! కాని, 'సీతకి టి. బి. లాంగుంది' అనుకున్నప్పట్నుంచీ అతను విపరీతంగా మారిపోయి, చివరికి కనిపించడమే బ్రహ్మాండం అన్నట్లు ప్రవర్తిస్తున్నాడట. డాక్టర్లు ఇక తనకేమీ ఫర్వాలేదన్నారని సీత చెప్పినా, అతను 'అలాగే మంచిదేగా' అంటూ మాటతప్పించేస్తూ తిరుగుతున్నాడట.

'ఇక నా కతనిమీద నమ్మకంలేదు బాబూ! మా పెళ్ళికి ముందే యీ జబ్బు రావడం మంచిదయిందనిపిస్తోంది. దీనివల్ల అతని నిజస్వరూపం తేలిపోయింది. లేకపోతే యావజ్జీవితం, అలాంటి దుర్బలుడ్ని కట్టుకున్నందుకు నేనెన్ని బాధలు పడేదానినో గదా!' అందిసీత కళ్ళు తుడుచుకుంటూ. నేను తెప్పరిల్లి 'అయితే జరిగిందానికి సంతోషించక దుఃఖిస్తావెందుకు?' అనడిగానాశ్చర్యంగా. నాకు జవాబుగా తిరిగి వెక్కి వెక్కి ఏడ్వడంతప్ప, సీత ఏమీ చెప్పలేకపోయింది. తాత్కాలికంగా ఏవో నాలుగు ఓదార్పు మాటలు చెప్పి - నేను లేచివచ్చేశానప్పటికి. అయితే, ఆరోజంతా దీర్ఘంగా ఆలోచించాను. సీత దుఃఖానికి మూలమేమిటని. చాలాసేపటికిగాని అంతు చిక్కలేదు. ఇక అవతారంగాడు ఆమె నొదిలేసి పోయినట్లే. అందువల్ల జరిగిందేమిటంటే- ఏమీ కాకపోయినా నిప్పులాంటి సీత రచ్చకెక్కింది. తలకొక రకంగా చెప్పుకొంటారికమీద. ఫలితంగా ఇక ఆమెకి పెళ్లనేదే జరగకపోవచ్చు. ప్రశాంతంగా, ఓ ఆదర్శ గృహిణిగా జీవించాలని ఆశించిన ఆమెకే కలగాలా యిలా? ఏమైనా, ఈ సందర్భంలో ఇక నేను కలగజేసుకోక తప్పదనిపించింది.

సంవత్సరాల తరబడి ఒక్క నా హృదయ కుహారంలోనే భద్రపర్చుకుంటూ వచ్చిన నా ప్రేమను సీత ముందు బహిర్గతం చేశానిక, సాహసించి. "భావిలో నీ బ్రతుకేదో అయిపోతుందని నీవేమాత్రం చితించవద్దని చెప్పిపోదా మనుకుంటున్నాను సీతా! నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నా కంఠంలో ఊపిరి వున్నంతకాలం నీమీద ఈగైనా వాలకుండా నా శాయశక్తులా పాటుపడ్డమే నాకు మిగిలిన ఆశయం. నమ్మి - నన్ను గుర్తుంచుకో!' అన్నాను వణికే గొంతుతో.




మంచంమీద కూర్చుని వింటున్నదల్లా సీత, చట్టున లేచి నిల్చుంది. నేను తలవంచుకున్నందువల్ల ఆమె ముఖ భంగిమలు చూడలేకపోయాను. కాని, ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసలు మాత్రం స్పష్టంగా తెలియసాగాయి నాకు. కొన్ని క్షణాలు మామధ్య భరించలేని నిశ్శబ్దం చేరింది. ఉన్నట్లుండి సీత, 'ఎన్నాళ్లనుండి?' అని ప్రశ్నించింది.

నేను తలెత్తి చూస్తూ, 'ఏమిటి?' అన్నాను.

'అదే - నీవు నన్ను ప్రేమించడం!' అన్నదామె కిటికీలోంచి బయటకు చూస్తూ.

నేను ధైర్యం తెచ్చుకుని, సర్దుకు కూర్చుని ఆది నుండి నాలో ఆమెపట్ల కలిగిన పరిణామమంతటినీ వరసగా వివరిస్తూ వచ్చాను. సీత మెల్లగా మంచంమీద వాలి, నేను చెప్పేది వినసాగింది.

నేను చెప్పడం ముగించి, పరకాయించి చూద్దును గదా - ఆమె మంచంమీద గోడకు ముఖం పెట్టుకొని పడుకుని వుంది. నిద్రపోవడం లేదుగదా అని లేచి దగ్గరకు వెళ్ళి చూచాను. లేదు-కాని, ఆమె కళ్లనుండి ఏకధారగా అశ్రువులు కారుతూ, తలగడాను తడిపేస్తున్నాయి. సీత నిశ్శబ్దంగా రోదిస్తోంది! అప్రయత్నంగా, ప్రప్రథమంగా నేనామెను స్పృశించాను. నా వైపుకు త్రిప్పుకున్నాను. 'నన్ను క్షమించుసీతా! నీకేమన్నా తోడ్పడగలనన్న ఊహతో ఇదంతా బయటపెట్టానేగాని లేకపోతే ఇప్పుడుకూడా ఈ విషయం వెల్లడించేవాడిని గాదనుకో. నిన్ను దుఃఖం నుంచి తప్పించాలనుకుని నీకా దుఃఖాన్ని పెంచినట్లున్నాను, క్షమించు...ఇదుగో, ఇప్పుడే వెళ్ళిపోతున్నాను—ఇక్కడున్నంచేకాదు, యీ ఊరినుంచే వెళ్ళిపోతున్నాను: సరేనా?' అని బయల్దేరాను.

కాని, సీత నన్ను పోనివ్వలేదు. లేచికూర్చుంది. నన్నూ కూర్చోమంది. 'బాబూ! ఇప్పుడు నే నేడుస్తున్నది నీవు నన్ను బాధించావని కాదు; నా కెంతో ప్రియమైన నీవు - ఇక నామూలంగానే బాధపడాల్సి వస్తుందే అని మాత్రమే - నమ్మూ. నేను నిన్నెంతో ప్రేమిస్తున్నాను. కాని, ఒక సోదరునిగా మాత్రమే సుమా! నాలో ఒక భావం కలగకూడదు. కలిగిందా - ఇక అది నాతో పోవాల్సిందే! ఈసంగతి నీకూ తెలుసు నిజంగా నీవు నాకు కలిగించిన ఓదార్పు, చేయబోయిన సహాయం సామాన్యమైనవి కావు. ఒక సోదరిలా వాటిని నేను స్వీకరించడానికి సిద్ధంగా వున్నాను' అంది.

నేనింకేమీ మాట్లాడలేక పోయాను. కాని, మనస్సాగరంలో ఉద్భవిస్తూన్న బడబానలం ఏక్షణాన్న నన్ను దహించి-బయటపడి, ఎదుటివారిని హింసిస్తుందో నన్న భయంతో మెల్లగా లేచాను.

'ఏం, వెళ్తున్నావా?' అన్నది సీత.

'ఊఁ!' అన్నాను.

'ఇదిగో, ఒకమాట. నీవు రాగానే నన్ను - కలత బారిన మనస్సుతో ఏ అఘాయిత్యానికీ పాల్పడనని ఒట్టువేయమని అడిగావు. అదేమాట ఇప్పుడు నేను నిన్ను అడుగుతున్నాను. ఒట్టేసి మరీకదులు' అంది, తెచ్చిపెట్టుకున్న మందహాసంతో. నేనూ నవ్వక తప్పలేదు. మా మధ్య ఏర్పడిన సంబంధ బాంధవ్యాలు అంత ఆదర్శంగా, బలీయంగా వున్నాయని నా కప్పటికిగాని తెలియలేదు.

నాటి రాత్రి మద్రాస్‌కి బయల్దేరాను. స్టేషన్‌కి అనుకోకుండా సీతకూడా వచ్చింది! ఒంటరిగా చూచి నాతో, 'ఓయ్! ఇదిగో, ఇలా చూడు. నాకు సేవలా శ్రేయోభిలాషివో, నీకు నేనూ అలానే అనుకో. ఏ విధంగానైనా నేను బాగావుండడమే నీకావలసిందని చెప్పావ్, గుర్తుందా? అలాగే నీ బాగే నాబాగని నొక్కి చెప్పిపోదామని వచ్చాను - గుర్తుంచుకో!' అందామె.

ఇక నే నేమనేది? ఏమనుకునేది? కాని - అప్పటినుంచి నేటివరకూ ఆమెకు తగిన వరుడ్ని నేనూ, నాకు తగిన వధువుని ఆమే వెతుకుతూనే వున్నాం. ఇంతవరకూ మా శ్రమ ఫలించలేదు. ఇకముందేమో— చెప్పలేను నేను.